# తెలిసినప్పుడే తెలుస్తుంది

• వై. విఠల్ రావు •

“టీ అయినా బాగానే వుంటుంది. బ్రూక్ బాండ్‌గాని, లిప్టన్స్‌గాని, డస్టుకాకుండా, ఆకు వుపయోగించుతే, బాగానే వుంటుంది తాగడానికి. నాకేమీ పర్వాలేదు' నేను తాగుతా, ఇవాళ వెళ్ళి టీపొట్లము తెస్తా ఒకవారంరోజులు మనం ఓర్చుకుంటే, కాఫీపొడుము దొరుకుతుంది.” అన్నాడు శర్మ భార్య మణితో.

“మీకేం, ఇంట్లోవాళ్ళము మేము టీ తాగలేక వుంటాము ఎక్కడైనా తాగడానికి ఆసరా యేమన్నా వుందా అంది మణి జవాబిస్తూనూ.

మొత్తానికి ఆ వారంరోజులూ, కాఫీ లేకుండా ఎలా గడపాలో బోధపడిందిగాదు ఆ దంపతులకి. శర్మ టీపొట్లము తెచ్చాడు. వేళకు వేడిగా ఏదో పడేది. ఎవరో నర్సూస్‌కి స్టాకువచ్చింది. 'క్యూ'లో ఇస్తున్నారట. అన్నారు అది చెవిని పడేటప్పటికి పరుగెత్తేడు నర్సూకి. ఇరవై, ముప్పైమంది జనమున్నారు ఒక లైనులో, ఏం లాభము? వారికి జవాబుచెప్తూ నిలబడింది ఒక బోర్డు, “స్టాకు లేదు.” అని నర్సూస్ మేనేజరు పొమ్మంటాడు జనాన్ని- ఒక్క పాతికపౌనయ్యా అని ఒకరు, ఒక రోగికి కావాలయ్యా అని మరి ఒకరు, ఈవిధంగా మొరపెట్టుకున్నా, మేనేజరు జవాబు ఒకటే “స్టాకు లేదు.” ఇంక శర్మమాత్రం ఏంచేస్తాడు?

వేరే వీధిలో ఒక షాపుకు ఒకటే సన్నగా తలుపుతెరుచుకుని ఒక కుర్రాడు నిశ్శబ్దంగా ఒకరొకరిని పంపుతున్నాడు లోపలికి. లోపలనుండి యివతలికి కొన్ని మొహాలు సంతృప్తికరంగా, సాధించామురా, అన్నట్టు వస్తున్నాయి. శర్మ కూడా అట్టే అలజడి చేయక, ద్వారందగ్గర నించుని లోపలికెళ్ళబోతూంటే. తుళ్ళిపడి వెనక్కితగ్గాడు. ఏమంటే, లోపల ఒక కొనుగోలుదారుని నిష్ఠూరమాడుతున్నాడు షాపు ప్రొప్రైటరు, “పోవయ్యా! నీ కిచ్చేదిలేదు. మీ వాళ్ళున్నారుగా నర్సూస్! పో, మామూలప్పుడు అక్కడకు పోయేదీని, లేనప్పుడు మేం కనిపిస్తామా? అది కాకుండా స్టాకు యిప్పుడే అయిపోయింది.” అటువంటప్పుడు తనకు చాన్సుయేమీ వుండదని శర్మ రోడ్డు పట్టేడు. సాధించలేకపోయాడు.

ఇంటికి రాగానే, మణి పరుగెత్తుకునివచ్చి. “ఏమండీ! తేలేదే? పోనీలెండి, మన యింటికెదురుగానున్నవాళ్ళబ్బాయికి డబ్బిస్తే ఎక్కడో తెస్తాడట. అయిదే వీశ కాఫిగింజలు ఏడురూపాయలో యెంతో గింజలైతేనేమి? ఎవరికోసము? నేను పొడుం చేస్తాలెండి డబ్బివ్వండి.” అని డబ్బు తీసికెళ్ళి ఆ ఎదురింటి అబ్బాయికిస్తే, వెళ్ళి తిరిగివచ్చి, ఇంతకుముందే అయిపోయినవటండీ,” అని డబ్బు వాపసిచ్చాడు.

వారంరోజు లీ విధంగా గడిచింది. ఇంకా స్టాకు రాలేదు. ఒకనాడు శర్మ బజారువీధిని వస్తూంటే, ఒక దుకాణమువద్ద బోర్డు “ఇచట కాఫిపొడుము అమ్మబడును,” అని వ్రాయబడి వున్నది. జనమా! ఎక్కువ లేరు. ఓహో? స్టాకువచ్చిందన్నమాట” అనుక్కొని లోపలికెళ్ళి ఒక అరపౌను పొడుము తీసికుని (కొంచెమెక్కువ ధరకి) యింటికి తీసుకువచ్చాడు. మణి సంతోషానికి మేరలేదు. కాఫీచేసింది. రంగు బాగానే వుంది. కాని రుచిమాత్రమంతగాలేదు. ఇదియేమి చెప్మా అనుకున్నారు. *

ఆ రాత్రి భోజనంచేసి, అరుగుమీద కబుర్లకి ఆ వీధివారంతా చేరేరు. 'శర్మ పరిచయస్తులు.'

---

* ఆనందవాణి

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు_1

★

[ప్రచురణ : ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-
అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.



## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణీ ఆఫీసు, 12 తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.


కాఫీగింజలు రావడానికింకా టైము పడ్తుందట, అన్నారు ఒకరు. వెంటనే శర్మ "వచ్చిందండీ నేను తీసుకొచ్చా నొకచోట పొడుము కాని అదొక మాదిరిగా వుంది అంతమాత్రమే." అన్నాడు.

"ఆ పొడుమైతే ఎక్కడబడితే అక్కడే దొరుకుతుంది. పోల్సన్స్ కాఫీడబ్బాలు, స్టేన్స్ కాఫీడబ్బాలలో పొడుం గుమ్మరించి పొట్లాలు కింద కట్టి, ఎక్కువధరకి అమ్మి లాభంచేసుకుంటున్నారు కొందరు దుకాణాదార్లు." అన్నాడు మరొకాయన.

"అందుచేతనే రుచి అలాగుంది." అనుకున్నాడు శర్మ లోపలికొచ్చి. కాని, అసలుసంగతి యీ విధంగా తెలిపిన తరువాత మణితో చెప్పలేదు. 'తెలిసినప్పుడే తెలుస్తుంది. ఈ లోపుగా అసలు గింజలు, పొడుము సిద్ధమవుతాయి.' అన్న ధీమాతో నిద్రబోయాడు శర్మ.

---

# పరాకు ముచ్చట

'సూర్యం'

పరాకు చిత్తగించే పెద్దమనిషి అడుగులో అడుగు వేసుకుంటూ స్టేషన్ ప్లాట్‌ఫారమ్ మీదికొచ్చేడు. రైలు కదలడానికి సిద్ధంగాఉంది వెనకనుండి ఎవరో బిగ్గరగా అరిచేరు, 'పరిగెత్తండి. పంతులుగారూ, టైమైపోయింది'

పెద్దమనిషి ఆ మాట వినడమే తడవుగా పరిగెత్తేడు. ఎల్లాగైతేనేం, పరిగెత్తి, చెమటలు కక్కుకుంటూ ట్రైను ఎక్కాడు. గార్డు విజిల్ వేశాడు. ట్రైను కదిలిపోయింది ఆ పెద్దమనిషి శుభ్రమైన స్థలంచూసుకొని, సుఖంగా కూర్చుని ప్రక్కవాడితో అన్నాడు. "అదృష్టవంతుణ్ణే సరిగా ట్రైను అందుకోగలిగా. ఆలస్యంగా వచ్చినా."

అంతలోకే మళ్ళా సీట్‌లోంచి లేచాడు గాభరాగా.

"అరి దేముడా! నే నీరైలెక్కే నేమిటి నే నెక్కడికీ బోదల్చుకోలేదు స్టేషన్‌మాస్టర్ని టీపార్టీ కాహ్వానించడానికొచ్చాను" అంటూ మెల్లగా కూర్చున్నాడు తన స్థలంలో.